# కబడ్డీ, ఖోఖో పోటీలలో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త :** జిల్లాస్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలలో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ రాయల శ్రీనివాసరావు, పాశం కృష్ణారావు, కోటేశ్వరరావు, ఒగూరి నాగేశ్వరరావు, కృష్ణకిషోర్, అచ్యుతరావు, ఫిజికల్ డైరెక్టర్ అంజి పాల్గొన్నారు. వివరాలను గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ రాయల శ్రీనివాసరావు తెలియజేశారు.



అండర్-19 పోటీలలో బాలుర విభాగంలో ఎ.కోటేశ్వరరావు, వై.రామకృష్ణ, బాలికల విభాగంలో జె.వెంకటమౌనిక, షేక్.షాజహాన్‌బి, డి.వెంకట మనోజ్ఞలు కబడ్డీ పోటీలలో ప్రతిభను కనపరిచారు. అదే విధంగా ఖోఖో పోటీలలో బాలుర విభాగంలో ఓ.అనీల్, పి.పవన్, ఎం.యోగేశ్వరరావు, బాలికల విభాగంలో తిరుపతమ్మ, జయలక్ష్మి, వెంకటశిరీషలు అద్భుత ప్రతిభను కనపరిచారు. వారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

**డిగ్రీ నాల్గవ సెమిస్టార్ ఫలితాలలో...**

డిగ్రీ నాల్గవ సెమిస్టార్ ఫలితాల్లో ఎంపిసిఎస్ విభాగంలో భార్గవలలిత, జయంతి, విజయరాజు, ఎంపిసి విభాగంలో బాలకుమారి, షేక్.షాజిద, పి.అశోక్, ఎంఎస్‌సిఎస్ విభాగంలో సాయిస్వప్న, కళ్యాణి, ఆదిలక్ష్మి, బికాంలో షాహిన్, సుబ్బారెడ్డి, ఉమామహేశ్వరి కాలేజ్ టాపర్స్‌గా నిలిచారు. 90 శాతం పైగా పాస్ పర్సంటేజ్ సాధించారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, రామకోటేశ్వరరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, ఎం.కోటేశ్వరరావు తదితరులు అభినందించారు.

# విక్టరీ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మంచి మార్కులు

**నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త :** విక్టరీ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆచార్య నాగార్జున యూనివర్శిటీ విడుదల చేసిన నాల్గవ సెమిస్టర్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ వద్దుల సుబ్బారెడ్డి అభినందించారు. కళాశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంపిసిఎస్ గ్రూప్‌లో అనంతలక్ష్మి 800 మార్కులకు గాను 770 మార్కులు, ఎంఎస్‌సిఎస్ విభాగంలో



జి.శిరీష 93 శాతం మార్కులు, బికాంలో జె.వెన్నెల 85 శాతం మార్కులు సాధించారు. అన్ని సబ్జెక్టులలో 98 శాతం పైగా తమ విద్యార్థులు మార్కులు సాధించారని ఛైర్మన్ వద్దుల సుబ్బారెడ్డి తెలియజేశారు. ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులు, విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

# నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు

## -ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర, నవంబరు 17 ప్రభాతవార్త:** నవరత్నాలలో పొందు పరిచిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తూములూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాబత్తుని మాట్లాడుతూ కులం..మతం..పార్టీ జెండా చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు చెప్పిన సమస్యలను 6 నెలల్లో పరిష్కరించనున్నట్లు తెలిపారు. తొలుత తూములూరులో నూతనం గా నిర్మించిన సచివాలయాన్ని శివకుమార్ స్థానిక నేతలతో కలసి



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శివకుమార్

ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ అరుణాబాయి, ఎంపిపి భీమవరపు పద్మావతి, ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహశీల్ధార్ నాంచారయ్య, వైసీపీ మండల కన్వినర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, తూములూరు, వల్లభాపురం ఉప సర్పంచులు మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, అవుతు పోతిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు, అద్దంకి బోసుబాబు, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఈమని హరికోటిరెడ్డి, ఎంపిటీసీ సభ్యులు అవుతు బసవపున్నారెడ్డి, మర్రెడ్డి మాధవి, శ్రీలత, నాయకులు బద్దిగం శ్రీనివాసరెడ్డి, అడపా నారాయణరెడ్డి, ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి, అద్దంకి వేణుగోపాల్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక తవ్వకాలకు అనుమతులు లేవని అడ్డుకున్న గ్రామస్తులు

## ఎస్ఐ చొరవతో ప్రారంభమైన ఇసుక తవ్వకాలు

**కొల్లిపర, నవబంరు 17 ప్రభాతవార్త:** కృష్ణానదిలో అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని కొల్లిపర మండల కొత్తబొమ్మువానిపాలెం గ్రామస్తులు బుధవారం రాత్రి తవ్వకాలను అడ్డుకున్నారు...తవ్వకాల వలన విలువైన మా భూములు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. వివరాల్లోకి వెళితే జెపీ సంస్థ ప్రతినిధులు నదిలో వరద నీరు తగ్గటంతో కొత్తపాలెం రీచ్‌లో





ఇసుకరీచ్‌లో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ రవీంద్రరెడ్డి, కృష్ణానదిలో లారీలకు ఇసుక పోస్తున్న ప్రొక్లెయిన్

తవ్వకాలను ప్రారంభించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు తవ్వకాలకు అనుమతులు చూపించి తవ్వకాలు జరపాలని భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో ఇసుక తవ్వకాలు నిలిపివేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రవీంద్రరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని తవ్వకాలకు జెపీ సంస్థకు అనుమతులు ఉన్నాయని చెప్పటంతో గ్రామస్తులు వెనుదిరిగారు. ఇదిలా ఉంటే జెపీ సంస్థ నిర్వహకులు లారీకు అదనంగా రూ.750 వసూళ్ళు చేస్తున్నారని..ఇసుక తవ్వకాలను అడ్డుకునేందుకు లారీ యజమానులు ప్రయత్నించారు. వెంటనే ఎస్ఐ రవీంద్రరెడ్డి తాను జెపీ సంస్థ ప్రతినిధులతో మాట్లాడతానని లారీ యజమానులకు చెప్పటంతో వెళ్ళిపోయారు..దీంతో ఇసుకరీచ్‌లో తవ్వకాలను మరలా ప్రారంభించారు.

# కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

**అమరావతి, నవంబర్ 17 ప్రభాతవార్త :** అమరావతిలోని శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం జరిగిన కార్యక్రమంలో ఎస్ఆర్‌కెహెచ్, శాంతినికేతన్, మార్గదర్శి, నెహ్రూ, ఎన్.ఇ.(ఎంపిపి), అగస్టీన్, వెలుగు (అంబేద్కర్) గురుకులం విద్యార్థులు



వారోత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి నెహ్రూ, ఎంపిపి హెచ్ఇ స్కూల్ పాఠశాల హెచ్ఎం కళ్యాణి అధ్యక్షత వహించారు. విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్‌పై ప్రోగ్రాం నిర్వహించారు. అలాగే విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. ముందుగా శ్రీ అమ్మంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజేతలైన వారికి ఈ నెల 20 వతేదీ ముగింపు రోజున బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందని గ్రంథాలయ అధికారి తెలియజేశారు.

# గ్రంథాలయ వారోత్సవాల ర్యాలీ

**పెదకూరపాడు, నవంబర్ 17 ప్రభాతవార్త :** 55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పెదకూరపాడులోని ఎస్సీ కాలనీలో గల ఎంపిపి స్కూల్, ఆర్‌సిఎం స్కూల్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం రన్నింగ్, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి.నిర్మల, థామస్, నహంతుల్లా, లైబ్రరీ వాణి తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

## : ఎమ్మెల్యే పీఆర్కే

**వెల్దుర్తి, నవంబరు 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శిరిగిరిపాడులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.



'గడపగడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే పీఆర్కే

ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ప్రజలు వైసీపీలో చేరుతున్నారన్నారు. వైసీపీలో ప్రతి ఒక్కరికి సమన్యాయం కల్పిస్తున్నామన్నారు. పార్టీ కోసం శ్రమించే ప్రతి ఒక్కరికీ సముచితస్థానం కలి ్పస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అలుగుమల్లి సంజీవరెడ్డి, సర్పంచ్ సంజీవమ్మ, తాడి వెంకటేశ్వరరెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాటి వీరారాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి

## పీఠాధిపతిపై సర్పంచ్ భర్త తేజానాయక్ ఆగ్రహం: సర్ధిచెప్పిన తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్

**కారంపూడి, నవంబరు 17 ప్రభాతవార్త:** ప్రపంచ చరిత్ర కలిగిన పల్నాటి వీరారాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత పల్నాటి ప్రజలపై ఉందని గురజాల ఆర్డీవో అద్దెయ్య అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షత పల్నాటి వీరారాధన ఉత్సవాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో అద్దెయ్య మాట్లాడుతూ పల్నాటి చరిత్రకు ఓ విశిష్టత ఉందని, పల్నాటి చరిత్రను దేశ నలుమూలలకు విస్తరింపజేసుకోవాల్సిన ఆవశ్యత క ఎంతైనా ఉందన్నారు. ప్రపంచ ంలో ఎక్కడా జరగని విధంగా కారంపూడిలో మాత్రమే వీరులకు ఉత్సవాలు జరుగుతాయని, ఉత్సవాలను తిలకించేందుకు



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న పీఠం నిర్వాహకుడు విజయ్‌కుమార్

తెలుగు రాష్ట్రాలోని వీరాచారవం తులు అధిక సంఖ్యలో పాల్గొంటారన్నారు. ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందన్నారు. విద్యుత్‌శాఖ ఎక్కడెక్కడ విద్యుత్ సమస్య ఉందో తెలుసుకొనిపరిష్కరించాలన్నారు. ఆచార వంతులకు ప్రత్యేక వసతులు కల్పించాలన్నారు. కారంపూడి, పేటసన్నిగండ్ల, గ్రామ పంచాయతీ పరిధిలోని సిబ్బంది పారిశుధ్య నిర్మూళన చేపట్టి వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మూత్రశాలలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈపై ఉందని తెలిపారు. ఉత్సవాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని కోరారు. పీఠం నిర్వాహకుడు బొగ్గరం విజయ్ మాట్లాడుతుండగా గ్రామ సర్పంచ్ భర్త తేజానాయక్.. విజయ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతులు చేపట్టామని, నాగులేరులో పూడిక తీయించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో కొద్దిసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ కలుగజేసుకొని ఇరువురికి సర్ధిచెప్పారు. ఈ సమావేశంలో పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యావారు, ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షఫి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సీఐ జయకుమార్, ఎస్ఐ రామాంజనేయులు, విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, చెన్నకేశవస్వామి ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ ప్రసాద్, వైసీపీ నాయకులు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, బొమ్మిన అల్లయ్య, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు చీతిరాల వెంకట కోటేశ్వరరావు, మిత్తింటి సాంబశివరావు, గుండా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో కవి సమ్మేళనం

**కారంపూడి, నవంబరు 17:** పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయాధికారి వేణుగోపి ఆధ్వర్యాన కవి సమ్మేళనం నిర్వహించారు. ప్రముఖ సాహితివేత్త, స్థానిక జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు బాణావత్ మాన్‌సింగ్‌నాయక్‌ను దుశ్శాలువల



తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి రామారావు, జ్యోతి శామ్యూల్, కాల్వ విజయ్, కొమెర వీర్ల, మాచర్ల ప్రకాష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**మాచర్ల, నవంబరు 17 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలురోన్నత, బాలికోన్నత పాఠశాలల్లోని 45 మంది విద్యార్థులకు గురువారం హైదరబాద్‌కు చెందిన బిగ్ హెల్ ్ప ఫర్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యాన రూ. 10 వేల విలువైన స్టడీ మెటిరీయల్‌ను అందజేశారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ తాటి




భాస్కర్‌బాబు మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి బిగ్‌హెల్ప్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు తమ సాయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని కోరారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. హెచ్ఎం షాహీం మాట్లాడుతూ బిగ్‌హెల్ప్ అందిస్తున్న సాయంతో విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బిగ్‌హెల్ప్ వ్యవస్థాపకుడు చాంద్‌బాషా విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హనుమమ్మ, జూపల్లి గంగాధర్, ఎక్ ్సమాస్ జాన్, పోతురాజు, సునీత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఉండాలి

## జిల్లా వ్యవసాయ సలహ మండలి చైర్మన్ సాయిమార్కొండారెడ్డి

**మాచర్ల, నవంబరు 17 ప్రభాతవార్త:** వ్యవసాయ సిబ్బంది రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ తగు సూచనలు చేయాలని జిల్లా వ్యవసాయ సలహ మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీకోదండ రామాలయంలో వ్యవసాయ సిబ్బందికి పొలంబడి జీఏపీ శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా హాజరైన సాయిమార్కొండారెడ్డి మాట్లాడు తూ పంటల్లో




శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న సాయిమార్కొండారెడ్డి

వచ్చే పురుగు, తెగుళ్ల నివారణకు రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందించాలన్నారు. ప్రభుత్వ పథకాలను రైతులకు వివరించడంతోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ అవి చేరేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత, సైదానాయక్, ఏడీఏలు శివకుమారి, జగదీశ్వరరెడ్డి, ఏవోలు లక్ష్మారెడ్డి, పుల్లారెడ్డి, బ్రహ్మారెడ్డి, హెచ్‌వో సురేష్, రైతు భరోస కేంద్రం సిబ్బంది, వీఏఏలు, వీహెచ్ఏలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

# చరిత్ర రాతలకు పునాదులు కవులే

**దుర్గి, నవంబర్ 17, ప్రభాతవార్త :** చరిత్ర రాతలకు పునాదులు కవులేనని చలపతి స్కూల్ డైరెక్టర్ భద్రాచలం అన్నారు. గ్రంథాలయం వారోత్సవాలలో భాగంగా గురువారం దుర్గి శాఖా గ్రంథాలయంలో కవుల జీవిత గాధల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. చరిత్ర రాతలకు పునాదులు కవులేనని



వారిని స్మరించుకోవటం మన ధర్మమన్నారు. కబీరు, యోగి వేమన, గుర్రం జాషువా, వా ్యస మహర్షి, శ్రీ శ్రీ లాంటి మహనీయులు ఎందరో సమ సమాజ స్థాపన కోసం కృషి చేసి చరిత్ర పుటలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. గ్రంథాలయ ఇన్‌చార్జి అధికారి మాచర్ల మెర్సీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లంకమోడు పాఠశాలల్లో నాడు - నేడు పనులు ప్రారంభం

**విజయపురిసౌత్, నవంబర్ 17 ప్రభాతవార్త :** విజయపురిసౌత్‌లోని లంకమోడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నాడు - నేడు ఫేజ్-2 కింద పనులను గురువారం ప్రారంభించారు. వైకాపా జిల్లా కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావు పాఠశాలలో వివిధ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో రూ.15.99 లక్షల వ్యయంతో మరుగుదొడ్లు, విద్యుత్ పనులు, మంచినీటి ప్లాంట్, పాత భవనం కూల్చివేత పనులను



ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు నూతన హంగులతో తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ మల్లె శ్రీను, ప్రధానోపాధ్యాయులు డెబోరా, తాతరావు, ప్రకాష్, అప్పలరాజు, ఆనంద్, ఉపాధ్యాయులు వెంకటేష్, అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేష్, మృత్స్యకార అధ్యక్షులు కారే ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం విజయవంతం చేయండి

## - హిమాలయ గురుదేవులు పిలుపు

**సత్తెనపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త :** పట్టణంలోని శరభయ్య హైస్కూల్ గ్రౌండ్‌లో ఈ నెల 19వతేదీన శనివారం అంగరంగ వైభవంగా జరిగే పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని హిమాలయ గురుదేవులు తెలియజేశారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ



మాట్లాడుతున్న హిమాలయ గురుదేవులు

18 హోమ గుండములతో రుద్రసహిత, చండీ హోమములు, వివిధ పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పుణ్యప్రదమైన కార్తీకమాసంలో జరిగే ఈ మహత్తర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహం, పూజ్య గురువు ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ట్రస్ట్ అధ్యక్షులు చెరుకూరి వెంకట్రావు, సహాయ కార్యదర్శులు కంబాల శ్రీనివాస్, కొండ్రు హనుమంతరావు, సభ్యులు పోట్ల ఆంజనేయులు, గడ్డం రాంబాబు, డి.తిరుపతయ్య, ఏ.సీతాపతిరావు, కంబాల ఆనంద్, ట్రస్ట్ సభ్యులు పాలొ ్గన్నారు.

# మమ్మల్ని విమర్శించేస్థాయి నీకు లేదు

## తెదేపా నేత బ్రహ్మారెడ్డికి వైకాపా నేత పిన్నెల్లి వెంట్రామిరెడ్డి హెచ్చరిక

**మాచర్ల, నవంబరు 17 ప్రభాతవార్త:** కనీసం వార్డు మెంబరుగా కూడా గెలవలేదు.. స్థానికంగా అసలే ఉండవు.. పెయిడ్ ఆర్టిస్ట్‌గా, నాన్ లోకల్ పేరొందిన నీకు మమ్మల్ని విమర్శించే స్థాయినీకు లేదు.. నోటికొచ్చినట్లు అవాకులు, చవాకులు పేలితే తాట తీస్తాం అంటూ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిపై వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో వెంకట్రామిరెడ్డి బ్రహ్మారెడ్డిపై నిప్పులు చెరిగారు. గుంటూరు నుంచి మాచర్లకు తిరుగుతూ ఉండే నీకు ఇక్కడి అభివృద్ధి ఏం తెలుస్తుందని ప్రశ్నించారు.. స్థానికంగా ఉంటే జరిగిన అభివృద్ధి కంటికి కనపడుతుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రోద్భలదంతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. చంద్రబాబు, యరపతినేని, లోకేష్‌ల ప్యాకేజీల కోసం మమ్మల్ని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం అన్నారు. మీ అమ్మ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో ఏడు మర్డర్లు చేయించి వాటిని సాకుగా చూపుతూ గుంటూరులో భూదందాలు చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. ఇటీవల ఓ నాయకుడికి ఫోన్ చేసి చందా రూపేణా డబ్బులు అడిగావు.. ఇది మేం నిరూపిస్తే ఏం చేస్తావంటూ సవాల్ విసిరారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ప్రజల కష్టాలు తెలుసుకొని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండేందుకు నవరత్నాలు ప్రవేశపెడితే వాటిని విమర్శిస్తావా అంటూ మండిపడ్డారు. మీ నాయకులు ప్రభుత్వం నుంచి లబ్ధిపొందలేదా అని ప్రశ్నించి టీడీపీ నేతలు ప్రభుత్వం నుంచి పొంది లబ్ధిని పేర్లతో సహా వివరించారు. స్థానికంగా ఉంటే అభివృద్ధి కనపడుతుందని, నువ్వు ఉండవు కాబట్టే నీకు అభివృద్ధి కనపడడం లేదని విమర్శించారు. మైనింగ్ గురించి మాట్లాడుతున్న నీకు యరపతినేని మైనింగ్ విషయంలో సీబీఐ కేసులో నిందితునిగా ఉన్నది తెలీదా అన్నారు. గతంలో సమస్యల పరిష్కారానికి ప్రజలు రోజుల తరబడి మండల కేంద్రాల్లో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, సచివాలయాల ఏర్పాటుతో గ్రామాల్లోనే సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లు తదితరవి ప్రపంచ స్థాయిలో ప్రశంసలు పొందుతుంటే, వాటిని విమర్శించడానికి సిగ్గు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ కుటుంబం 1994 నుంచి రాజకీయాల్లో ఉందని, గెలుపోటములైనా నమ్ముకున్న ప్రజల్ని, నియోజకవర్గాన్ని వదిలి



వెళ్లేది లేదని స్పష్టం చేశారు. ఎప్పటికీ తాము ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. అందుకే ప్రజలు తమను నాలుగుమార్లు గెలిపించారన్నారు. ఎవరిస్థాయి ఏంటో నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. చంద్రబాబు వద్ద మెప్పు పొంది టిక్కెట్టు కోసం ఇష్టమొచ్చినట్టు మాట్లాడటం తగదని, రాజకీయ లబ్ధి కోసం గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించటం మానుకోవాలన్నారు.

**కోట్లాధి రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధి**

వైసీపీ అధికారంలోకి వచ్చాక కోట్లాధి రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. నవరత్నాల ద్వారా 3,13,063 మంది లబ్ధిదారులకు డీబీటీ కింద రూ. 811.41ల లబ్ధి చేకూరిందన్నారు. నాన్ డీబీటీ కింద ఎన్నో కోట్ల రూపాయల లబ్ధి జరిగిందన్నారు. నియోజకవర్గంలో 20791 మంది నిరుపేదలకు నివేశనా స్థలాలు మంజూరు చేశామన్నారు. మాచర్ల పట్టణ పరిధిలో 5200 మందికి ఇళ్ల స్థలాలను అందించామన్నారు. సీసీ రోడ్లు, సచివాలయాలు, రైతు భరోసా, మిల్ ్క సెంటర్లు, విలేజ్ క్లినిక్‌ల కింద రూ. 249.15 కోట్లు వెచ్చించామన్నారు. నాడు-నేడు పథకం కింద 266 పాఠశాలలను రూ. 72.11 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. తాగునీటి సమస్య తీర్చేందుకు రూ. 32 కోట్లు వ్యయం చేశామన్నారు. స్థానికంగా ఉండుంటే ఈ అభివృద్ధి నీకు కనపడేదని ఎద్దేవా చేశారు. చర్చకు పిలిచే స్థాయి నీకింక రాలేదంటూ ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర ్మన్ తురకా కిషోర్, శెట్టిపల్లి యలమంద, నర్సిరెడ్డి, మోర్తాల ఉమామహేశ్వరరెడ్డి, అబ్దుల్ జలీల్, బోయ రఘురామిరెడ్డి, సాయి మార్కొండారెడ్డి, పోలూరి నరసింహారావు, షక్ కరిముల్లా, బూడిద శ్రీనివాస్ యాదవ్, యేచూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

